# పర్యావరణం

స్వచ్ఛమైన గంగానదిని శుభ్రము చేయవలసిన అవసరం ఏంటి ?గంగా శుభ్రత ప్రణాళిక ఎందుకు? చాలామంది ప్రజలు స్నానాలకు కర్మలను ఆచరించుట గంగా జలం వాడుతారు మరియు వ్యర్ధ పదార్థాలను పారవేయుటకు కూడా గంగానదిని వాడుతున్నారు. పెద్ద పెద్ద నగరాలలో మీరు ఉంటుంటే, గాలిలో విపరీతమైన పొగ, దుమ్ము కుళ్ళుతున్న చెత్త నుండి దుర్గంధం, వాహనాల నుండి అధిక స్థాయిలో శబ్దాలు మొదలగునవి మీకు పరిచయమే .మీకు తెలుసా, ఇవన్నీ సమస్యలను సృష్టిస్థాయి? వీటి వలన మీరు ప్రభావితం అవుతారు?వాటిని నివారించగలరా? వాటిని నివారించుటకు మరియు వాటి యొక్క హానికర ప్రభావములను తగ్గించుటకు మీరూ  ఏం చేయగలరు? ఈ పాఠంలో వీటికి మరియు  ఇటువంటి ఇతర ప్రశ్నలకు జవాబులు పొందుతారు.

పర్యావరణం –మన చుట్టూ ఉన్న పరిసరాలు ,గాలి ,నేల, నింగి మొ"వి అన్నీ పర్యావరణముగా చెప్పవచ్చు. నేడు మన జీవన విధానాల వలన ఈ పర్యావరణం అనేది దుమ్ము ,ధూళితో, పొగతో ,దుర్గంధంతో కలుషితమైపోయింది. అవి మన ఆరోగ్యంపైనా హానికరం ప్రభావాన్ని చూపుతున్నాయి.

కాలుష్యము –సాధారణముగా ఉన్నవాటికంటే ఎక్కువ పదార్థాలు పర్యావరణానికి కలిసి దానిని మలినపరచడాన్నే కాలుష్యం అంటారు.

కలుషితాలు –కాలుష్యమును కలిగించే పదార్థాలను కలుషితాలు అంటారు .

కాలుష్యాలు నాలుగు రకాలు అవి.




## నీటిని శుద్ధి చేసే పద్ధతులు

1. మరిగించుట 2. వడకట్టుట  3.నిరంజనం  4.క్లోరిన్ కరిగించుట

5.వడపోయుట.

వర్షపు నీటి సమీకరణం– వర్షపు నీటిని సేకరించి ,భూగర్భంలో గాని ,పైకప్పు మీద గాని ,ట్యాంకులో నిల్వచేసి ,కరువు సమయంలో వాడుకోవచ్చును. దానిలో

కొంత భూమిలోనికి ఇంకేటట్లు చేసి ,భూగర్భ జలస్థాయిని పెంచవచ్చును. ఈ రకంగా వర్షపు నీటిని సేకరించి సంరక్షించుటను వర్షపు నీటి సమీకరణం అంటారు.

నిర్వనీకరణం–వృక్షాలు లేదా అడవులను నరుకుటకు నిర్వనీకరణం అంటారు.

వనీకరణము–మొక్కలను నాటుటను వనీకరణము అంటారు.

రీసైకిల్ అనగా– పాత న్యూస్ పేపర్లను, కొత్త పేపర్లను, కాగితపు సంచులు మొ" వాటిని పాత గాజు సీసాలు, ప్లాస్టికులను కరిగించి కొత్త వస్తువులను చేయవచ్చు. వాటిని తిరిగి వాడుకోవచ్చును. దీనిని రీసైకిల్ అంటారు.

క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి?

1. పర్యావరణం అనగానేమి ?

2.కాలుష్యం మరియు కలుషితాలను నిర్వహించండి?

3. కాలుష్య రకాలను తెలపండి?

4. నీటిని శుద్ధి చేసే పద్ధతులను రాయండి?

5. వర్షపు నీటి సమీకరణం అనగా నేమి?